తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి

బుధవారం
24 సెప్టెంబర్ 2025

పేజీలు : 8



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో...

# పేద వాడిని కొట్టు!! ఉన్నవాడికి పెట్టు!!

- కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం మంత్రి ఆదేశాలను పట్టించుకోని అధికారులు
- దేవుడు వరం ఇచ్చిన పూజారి కనుకరించడు ఇది పేదవాడి ఆత్మఘోష
- ఇందిరామ రాజ్యంలో ఇల్లు లేని పేదోళ్లకు ఇందిరమ్మ ఇల్లు తక్షణమే మంజూరు చేయాలి
- సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బాదావత్ శీను నాయక్ ప్రభుత్వానికి కోరారు




**కామేపల్లి,సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** కామేపల్లి మండల పరిధిలోని జాస్తి పల్లి గ్రామం పంచాయతీలో సిపిఎం పార్టీ ఆధ్వరంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో పేదోళ్లకు ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారులకి ఇండ్లు మంజూరు సర్వే ఎంపికలో పేదోడికి కొట్టు ఉన్నోళ్ళని పెట్టు అనే సామెతతో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పేదోళ్లపై ఎలా స్పందిస్తూ న్యాయం చేస్తారో వేచి చూడాల్సిందేనని వారు అన్నారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బాధావత్ శ్రీను మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తూ ఇండ్ల వద్దకు వెళ్లి పేద ప్రజల వాళ్ళ స్థితిగతులు చూశారు జాస్తి పల్లి గ్రామంలో బీసీ కులం కు చెందినవారు వాళ్లకు పూర్తిగా ఇల్లు లేకుండా పట్టాలు కప్పుకొని నివసిస్తున్నారు వారు ఆ గ్రామంలో ఉన్న చిన్న పెద్ద నాయకత్వాన్ని ప్రతిరోజు ఇల్లు అడగగా రెండో విడతలో ఇస్తాం మూడో విడతలో ఇస్తామని చెప్పి తెలిపారు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకి ఇల్లు ఉన్నవారికి ఇస్తున్నారు తప్ప.కాంగ్రెస్ కాని వారు పూర్తిగా ఇండ్లు లేని వారు చాలామంది నివసిస్తున్నారని రేకుల కింద పట్టాలేసుకొని వాన వస్తే ఎండకు వారి పిల్లలు చాలా అవస్థలు పడుతున్నారని వారిని గుర్తించి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని మంత్రికి ఆయన డిమాండ్ చేశారు ఈ జాసుపల్లి గ్రామవాసి బీసీ వడ్డెర కులం కు చెందిన వారికి ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న కూడా గ్రామ మండల అధికారుల చుట్టూ తిరిగిన కూడా స్పందించక పోవడం చాలా బాధాకరమని వారు ఆరోపించారు ఇంకనైనా స్పందించి పేదవాళ్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఈ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో పేదోళ్లకు న్యాయం చేసి ఆదుకోవాలని వారు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేటట్టు చూస్తామని ఇండ్ల లబ్ధిదారులకు మిగతా 2లో



కోదాడ కోర్ట్ ఆవరణలో

## బతుకమ్మ వేడుకలు

**కోదాడ, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** కోదాడ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యాయమూర్తులు, మహిళా న్యాయవాదులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలకు ఆడి పాడారు.అనంతరం సబ్ జడ్జి కే. సురేష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కే భవ్య, జూనియర్ సివిల్ జడ్జిలు ఎండి ఉమార్, జాకీయా సుల్తానా, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షు లు ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ,రాధాకృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి,పాలేటి నాగేశ్వరరావు, గట్ల నరసింహారావు, ఈదుల కృష్ణయ్య, రంగారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన సహస్ర ఫౌండేషన్ చైర్మన్ శివప్రసాద్

చౌటుప్పల్ జనం సాక్షి

## భువనగిరిని సుందరీకరణ చేస్తాం

భువనగిరి పట్టణంలోని జగదేవ్ పూర్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , మున్సిపల్ కమీషనర్ రామలింగం



**భువనగిరి, సెప్టెంబర్ 23 (జనంసాక్షి)** భువనగిరి పట్టణం నుండి జగదేవ్ పూర్ వెళ్లే రోడ్డు విస్తరణ పనులను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , మున్సిపల్ కమీషనర్ రామలింగం మున్సిపల్ డిఈ, ఇతర అధికారులు పరిశీలించారు.

మిగతా 4లో

## కొత్తగూడెంలో వ్యక్తి దారుణ హత్య

- హత్యకు కారణం అక్రమ సంబంధమే అని చర్చ
- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ కొత్తగూడెం
- ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో డిఎస్పి రెహమాన్ విచారణ
- కేసును ఛేదించే పనిలో డి.ఎస్.పి, సిఐ ఎస్సైలు
- నిందితులు ముగ్గురు ఉన్నట్లుగా అనుమానం





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలను హతాత్పరిణామానికి గురిచేసిన హత్య ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గణేష్ టెంపుల్ ప్రాంతంలో నివాసముంటున్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి వీసంశెట్టి రామ్మోహన్ రావును దుండగులు ఇనప రాడ్డుతో తలపై అతి దారుణంగా కొట్టి హత్య చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగి ఆధారాలు సేకరించే పనిలో పడ్డారు. రామవరంలో నివాసముంటున్న ముస్లిం యువకుడు మరొక వ్యక్తితో కలిసి సోమవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో చిరుజల్లుల వాన పడుతున్న సమయంలో మాస్క్ ధరించి రామ్మోహన్రావు ఇంటికి వెళ్లి బయటికి లాక్కువచ్చి మిగతా 2లో

# కొత్తగూడెంలో వ్యక్తి దారుణ హత్య





వెంట తెచ్చుకున్న సుత్తిలాంటి ఇనుప రాడ్డుతో తలపై విచక్షణారహితంగా కొట్టాడు. చని పోయాడని నిర్ధారించుకున్న అనంతరం వెళ్లి పోయారు. డిఎస్పి పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో కీలకమైన ఆధారాలతో రామవరంలోని నిందితుడు ఇంటిని చుట్టుముట్టి అదుపు లోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. విచారణలో పలు ఆసక్తికర కథ లతో పోలీసులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసినా ఎట్టకేలకు పోలీసుల విచారణలో నిజాలు చెప్పినట్లుగా తెలుస్తోంది. అక్రమ సంబంధం కూడా ఈ హత్యకు కారణమైనట్లుగా తెలియవ స్తోంది. హత్య జరిగిన వెంటనే స్పందించిన సబ్ డివిజన్లోని వన్ టౌన్, టూ టౌన్ 3 టౌన్, లక్ష్మీదేవిపల్లి, ట్రాఫిక్ సిఐ, ఎస్ఐలు చురుగ్గా స్పందించడంతో హర్షం వ్యక్తమవుతోంది.

**శభాష్ పోలీస్ అంటున్న గూడెం ప్రజలు**

సోమవారం రాత్రి సరిగ్గా 9 గంటల ప్రాంతంలో వ్యక్తిని హత్యచేసిన ఘటన కొత్తగూడెం ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. కానీ అందరు శభాష్ అనిపించేలా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో విచారణ చేపట్టిన డిఎస్పీ నేతృత్వంలో సిఐఎస్ఐల బృందం సినిమాల్లో చూపించినట్లుగా మూడు గంటల్లో చాకచక్యంగా వ్యవహరించడం, నిందితులను అదుపులోకి తీసుకోవడం పోలీసుల పనితీరుకు అద్దం పడుతుంది. 24 గంటల్లో కేసు మొత్తం పూర్తిచేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

**గూడెం ప్రజలు అవాక్కయ్యారు..**

మటన్ కొట్టుకుని జీవించే వ్యక్తి మర్డర్ చేశాడంటే ఒక్కసారిగా అక్కడ ఉన్న జనానికి అర్థం కాలేదు. మృతుడు రామ్మోహన్రావు భార్య అరుస్తున్నాగాని ఏం జరుగుతుందో అని చుట్టుపక్కలవారు తెలుసుకునేలోపు జరగాల్సిన దారుణం జరిగిపోయింది. అక్కడ ఉన్నవారు మృతునికి ఎవరితో తగాదాలు లేవని, అందరితో సౌమ్యంగానే ఉంటాడని, అయినా దాదాపు సగం వయసు తేడా ఉన్న వ్యక్తులు వచ్చి రామ్మోహన్ రావును హత్య చేయడం అంటే ఆస్తికి సంబంధించిన లావాదేవీలు లేదా ఇతర అక్రమ సంబంధాలు కారణమై ఉంటాయని చర్చించుకుంటున్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో

## పేద వాడిని కొట్టు!! ఉన్నవాడికి పెట్టు!!!

భరోసా కల్పించారు లేనియెడల దశలవారీగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి తమ హక్కులను కాపాడుతు పేదలకు ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హామీ ఉండి నిలుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల సత్యనారాయణ ఆమంచి అంజయ్య ఉప్పతల వెంకన్న అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## సబ్ జూనియర్స్ బాలికలకు

# క్రీడా దుస్తులు పంపిణీ

**కోదాడ, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**

సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవి స్కూల్ లో జరుగుతున్న సబ్ జూనియర్స్ బాల బాలికల కబడ్డీ కోచింగ్ క్యాంపు గత రోజుల నుండి జరుగుతుంది. అందులో భాగంగా శ్రీ వైష్ణవి స్కూల్ డైరెక్టర్ లక్ష్మణ్ బాలికలకు క్రీడా దుస్తులు అందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహ రావు మాట్లాడుతూ క్రీడాకారులకు ఇంతటి అవకాశం కల్పించిన వైష్ణవి స్కూల్ యాజమాన్యానికి అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాం చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, క్రీడాకారులు ప్రదీప్, రమేష్ బాబు, కోటేశ్వరరావు, సత్యనారాయణ ,ఉదయ్పాల్గొన్నారు.





## సీఎంఆర్ఎఫ్ 60, వేల రూపాయల చెక్ అందజేత

**నేరేడుచర్ల( జనంసాక్షి) :**

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 60,000/- రూపాయల చెక్కును పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి లబ్ధిదారు షేక్ సమీర్ బాబాకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల లోని మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. పేదలు వైద్యం కోసం ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని, అలాంటి కష్ట కాలంలో ముఖ్య మంత్రి సహాయనిధి పేదలకు ఎంతో మేలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామావత్ పాండు నాయక్ ప్రధాన కార్యదర్శి జంగిలి. వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు పొల్వాయి కృష్ణమూర్తి, చింతమల్ల సైదులు ,లక్ష్మయ్య ,మెండే జాను తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన జీఎస్టీ ప్రకారం కిరాణా షాపుల్లో

# ధరలు తగ్గించాలి

## పి.వై.ఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిత్యావసర వస్తువులపై జీఎస్టీ తగ్గించిన నేపథ్యంలో, కిరాణా దుకాణాల్లో వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు. మంగళవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లుగా జీఎస్టీ పేరుతో ప్రజలపై ఆర్థిక భారం మోపిన కేంద్రం, ఇప్పుడు కొన్ని వస్తువులపై పన్నులను తగ్గించిందని తెలిపారు. అయితే, వ్యాపారులు మాత్రం ఆ ప్రయోజనాన్ని వినియోగదారులకు చేరనీయడం లేదని ఆయన విమర్శించారు. జీఎస్టీ పెరిగిన సందర్భంలో పాత స్టాక్కే కొత్త రేట్లు పెట్టి ప్రజలను దోచుకున్న వ్యాపారులు, ఇప్పుడు పన్నులు తగ్గిన సందర్భంలో మాత్రం ధరలు తగ్గించకపోవడం అన్యాయం అని శివ ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో దసరా పండుగ రానున్నందున ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేసే అవకాశం ఉందని, ఈ సందర్భంలో ధరల తగ్గింపు సాధారణ, మధ్యతరగతి మరియు పేద ప్రజలకు గణనీయమైన ఉపశమనాన్ని అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యాపారులు వెంటనే నిబంధనలకు అనుగుణంగా ధరలు తగ్గించకపోతే, అధికారులు దీనిపై పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని, లేకపోతే పి.వై.ఎల్. తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పగడాల శివ హెచ్చరించారు.




# మండల వైద్యశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు మూల స్తంభం బతుకమ్మ వేడుకలు
- మండల వైద్య అధికారులు డాక్టర్ చందన డాక్టర్ శిరీష

**కామేపల్లి,సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఒగా పూలను పేర్చి పూజించి దేవతలా చూసుకునే అరుదైన పండగ బతుకమ్మ అని మండల వైద్యాధికారులు డాక్టర్ చందన,డాక్టర్ శిరీష అన్నారు. మంగళవారం కామేపల్లి మండల ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరా లను వారు ప్రారంభించి మాట్లాడారు. తొమ్మిది రోజులు పాటు జరిగే బల్లం వేడుకల్లో బతుకమ్మ వేడుకల్లో ఆడబిడ్డలందరూ కలిసి వెలిసి తీరక పువ్వులను తీరొక్క పువ్వులను పేర్చి ఆడుకునే పండగ బతుకమ్మని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో పనిచేసే సూపర్వైజర్లు హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ




వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు రాధాకృష్ణ ,లక్ష్మి, స్టాఫ్ నర్స్ పుష్పలత, హెల్త్ అసిస్టెంట్లు తిరుమలయ్య,శ్రీనివాస్, మల్లికార్జున్, ఎల్ టి ఉమా మహేశ్వరరావు, ఏఎన్ఎంలు తులసి, అరుణ, రమాదేవి, వెంకటరమణ, రమణ సెకండ్ ఏ ఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

## దండు మైసమ్మ ఆలయం వద్ద కొబ్బరికాయ

# 50రూపాయలు

### కలెక్టర్ కు పిర్యాదు చేసిన గ్రామస్తులు ..

**ఆత్మకూర్ ఎస్ (జనంసాక్షి):**
మండల పరిధిలోని నెమ్మికల్లు శ్రీ దండు మైసమ్మ ఆలయం వద్ద ఇష్టానుసారంగా కొబ్బరికాయలు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక కొబ్బరికాయ 50 రూపాయలకు విక్రయిస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని కొబ్బరికాయల కాంట్రాక్టర్ ఆలయ అధికారిపై స్థానికులు జిల్లా కలెక్టర్కు సోమవారం ఫిర్యాదు చేసినట్లు విలేకరులకు తెలిపారు. 2024 డిసెంబర్లో కొబ్బరికాయల వేల పాట ను గుట్టు చప్పుడు కాకుండా హైదరాబాదులో ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయంలో ఆరు లక్షల 98 వేలకు దక్కించుకున్న స్థానిక కాంట్రాక్టర్ రేణుకుంట్ల ఉపేందర్ నిబంధనల ప్రకారం 30 రూపాయలచొప్పున కొబ్బరికాయను చిల్లర షాపులు, పూలు అమ్మే వారికి ఇవ్వాల్సి ఉంది వారు పూలు కుంకుమ పసుపు తో కలిపి 40రూపాయలకు అమ్మాలి ఈనెల 15 నుండి కొత్తగా వచ్చిన ఎండోమెంట్ అధికారి సహకారం తో కాంట్రాక్టర్ 40 రూపాయలకు కొబ్బరికాయను అమ్ముతున్నారని వీరి దగ్గర తీసుకున్న చిల్లర వ్యాపారులు 50 రూపాయలకు భక్తులకు అమ్ముతుండగా స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎండోమెంట్ అధికారి కి ఎన్నిసార్లు ఈ విషయమై ఫిర్యాదు చేసినప్పటికీ విధులకు సక్రమంగా హాజరు కాకపోవడమే కాకుండా సదర్ కాంట్రాక్టర్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సోమవారం కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారి పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. అధిక ధరలకు కొబ్బరికాయలు అమ్ముతున్న కాంట్రాక్టర్ పై అతనికి సహకరి స్తున్న ఎండోమెంట్ అధికారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పిర్యాదు ఇచ్చిన వారిలో మాజీ సర్పంచ్ గోపగాని సత్యం, బుడిగే సైదులు, రేపాక వెంకటరెడ్డి ,గోపాలకృష్ణ, బి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.



# పరిశుభ్రతను పాటించి

# అంటు రోగాలను అరికట్టాలి

### మండల వైద్యాధికారి డాక్టర్ సుచరిత

### ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి

**వేములపల్లి సెప్టెంబర్ 23 (జనంసాక్షి)**
ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి అంటురోగాలను అరికట్ట లని వేములపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ సుచరిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి లు అన్నారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణమాసం కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ సుచరిత సూపర్వైజర్ నాగమణి లు పరిసరాల పరిశుభ్రత పౌష్టికాహారం తదితరు అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలోని తల్లులు, కిశోర బాలికలు , టీచర్లు పోషణ మాసం సందర్భంగా తీసుకోవలసిన ఆహారం, చిరుధాన్యాలు, పప్పులు, పల్లీలు, బెల్లం, నువ్వులు, ఖర్జూర, ఆకుకూరలు, పాలు ,పండ్లు ,మాంసం, తీసుకోవడం వల్ల కలిగేప్రయోజనాలను వివరించారు.త్రాగే నీరు పరిశుభ్రంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ సి హెచ్ ఓ సిహెచ్ఓ , ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు, చిన్నారుల తల్లులు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్మారక పాటల పోటీలు

### మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం స్మారక పాటల పోటీలను విజయవంతం చేయాలని మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న గాన గంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఐదవ వర్ధంతి సందర్భంగా జిల్లా స్థాయి పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలబాలికలకు, పెద్దలకు రెండు కేటగిరీలుగా ఈ పోటీలు నిర్వహించి, ప్రోత్సాహక నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సృజన కాన్సెప్ట్ స్కూల్ నందు ఉదయం నుండి సాయంకాలం వరకు పాటల పోటీలు జరుగుతాయని చెప్పారు. అదే రోజు సాయంకాలం పుర ప్రముఖులచే ప్రశంసాపత్రం, జ్ఞాపిక, నగదు పురస్కారం ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో సంగీత, సాంస్కృతిక పురోభివృద్ధి ధ్యేయంగా మనం వికాస వేదిక పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆ మహా గాయకునికి సూర్యాపేట పట్టణంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని వారికి ఆరోజు ఘనమైన నివాళి అర్పించాలనీ కోరారు. కళాకారులలో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాటల పోటీల నిర్వహణకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్ సహకరిస్తున్నట్లు తెలిపారు.



# కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలి

### భవన నిర్మాణ కార్మికుల స్కీం లను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చే జి ఓ నం 12 ను సవరించాలి

### సిఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగొరిగే సోములు ల డిమాండ్

**భువనగిరి, సెప్టెంబర్ 23(జనంసాక్షి)**
భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం , భవన నిర్మాణ కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగే సోములులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులపై కన్నేసిన ప్రభుత్వం కాజేయాలని చూస్తుందని అందుకోసం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టిందనీ విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం,సహజ మరణం, శాశ్విత, పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ జీవో నెంబర్ 12 ను తీసుకువచ్చిందని దాన్ని వెంటనే సవరించి ప్రభుత్వమే కార్మిక శాఖ కార్యాలయం ద్వారా సక్రమంగా అమలు అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. జి ఓ 12 ద్వారా 346 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని విమర్శించారు. ఇప్పటికే సి ఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 456 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించి తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 12 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలు అపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె శ్రీను, కొంగరి మారయ్య, వంగాల మారయ్య, కలకుంట్ల శివ కుమార్,జిల్లా సహాయ కార్యదర్శులు కూరెళ్ళ నరసింహ , తూటి వెంకటేష్, చుక్క రామచంద్ర, ఈర్ల మైసయ్య,జిల్లా కమిటి సభ్యులు బందెల ఈశ్వర్,గడ్డమీద.నరసింహ , కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## సిట్రస్ జాతుల పండ్ల తోటలపై విద్యార్థులకు అవగాహన

### ఉద్యానవన పరిశోధన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాజ గౌడ

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**
సిట్రస్ జాతుల పండ్ల తోటల పెంపకంపై మండల కేంద్రంలోని



ఉద్యానవన పరిశోధన కేంద్రంలో మంగళవారం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాజా గౌడ అగ్రికల్చర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా నాలుగు నెలల శిక్షణ కోసం మండల కేంద్రంలోని ఉద్యానవన పరిశోధన కేంద్రానికి వచ్చిన రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ విద్యార్థులకు ఆయన సిట్రస్ జాతుల పండ్ల తోటల మొక్కలపై పూర్తిగా అవగాహన కల్పించారు. సిట్రస్ జాతుల పండ్ల మొక్కలకు వచ్చేటువంటి తెగుళ్లు వాటిని ఇలా నివారించాలో వివరించారు.

# ఈనెల 26న పేరెంట్స్ మీటింగ్

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
ఈనెల 26వ తారీఖున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ తెలిపారు. మంగళవారం కళాశాలలో అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్ బోర్డు కమిషనర్ మరియు డిఐఈఓ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులందరూ తమ తమ తల్లిదండ్రులను తీసుకొని కళాశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థులకు కావలసిన వసతులు, సౌకర్యాలు, విద్యా విషయంలో ఏమైనా సందేహాలు సమస్యలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చుపేర్కొన్నారు. పేరెంట్స్ కూడా తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పేరెంట్స్ మీటింగులో పాల్గొనాలని పేర్కొన్నారు. అధ్యాపకులు అందరూ తమ తమ విద్యార్థుల తల్లిదండ్రులు తో పాటు కళాశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి



ఖమ్మం, సెప్టెంబర్ 23 (జనంసాక్షి)
ఖమ్మం 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధి నగర్ లలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులైన జెట్ట ఎల్లయ్య కు 38,000/- మేకల సంధ్యకు 20,000/-, చీర వెంకటయ్య కు 21,000/- , సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 3 చెక్కులకు కలిపి రూ.ఎ79,000/- మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓ బి సి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింల సంక్షేమం కోసమే మైనార్టీ మహిళా యోజన

## మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్



హాలియా, సెప్టెంబర్ 23 జనంసాక్షి :
ముస్లింల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని నాగార్జునసాగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్ అన్నారు. స్థానికంగా మంగళవారం హాలియా పట్టణంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పేరుతో ఒంటరి మహిళలు, వితంతువులు, విడాకులు తీసుకున్న వారు, అనాధ మహిళలకు రూ.50000 ఆర్థిక సహాయం అందించనుందని.. రేవంతన్నా కా సహారా కింద ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన వర్గాలకు రూ. లక్ష గ్రాంట్ తో మోపెడ్స్ ఇవ్వనుందని.. అర్హులు అక్టోబర్ 6 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెండు పథకాలను ముస్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రెండు స్కీములు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయన్నారు. మహిళలు చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇందిరమ్మ యోజన తోడ్పడుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చి వెంటనే అమలు చేసే నాయకుడని కొనియాడారు. మైనార్టీలంతా రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఋణపడి ఉండాలన్నారు.

# గ్రంథాలయ సంస్థ అభివృద్ధి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ



భువనగిరి, సెప్టెంబర్ 23 (జనంసాక్షి)
జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి అధ్యక్షతన జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగులతో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు సమయ పాలన పాటించడం, గ్రంథాలయ సెస్సు వసూలు, మెంబర్షిప్ డిపాజిట్, గ్రంథాలయ ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవడం, పాఠకులకు కోరిన పుస్తకాలను వెంటనే ఆన్ డిమాండ్ ద్వారా పంపించుట, బిల్డింగ్ రిపేర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుట వంటి విషయాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్ మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# యస్.బి.ఐ.టి.లో ముగిసిన 5 రోజుల సర్వీస్ నౌ వర్క్ షాప్





ఖమ్మం, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):
ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాల లో ప్రముఖ బహుళజాతి సాఫ్ట్ వేర్ సంస్థ సర్వీస్ నౌ సర్టిఫికేషన్ 5 రోజుల శిక్షణా తరగతులు మంగళవారం తో ముగిసాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక అనుభవం కలిగిన నిపుణులు ఎం. నోవా పర్యవేక్షణలో గత ఐదు రోజులుగా నిర్వహించబడిన సర్వీస్ నౌ వర్క్ షాప్ విద్యార్థులకు సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్,అప్లికేషన్ డెవలప్మెంట్లపై తమ నైపుణ్యాలను పెంచుకోవటానికి ఎంతో ఉపయోగపడిందని ఆయన అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి మాట్లాడుతూతమ కళాశాలలో ఎంపిక చేయబడిన చివరి సంవత్సర కంప్యూటర్ సైన్స్ విద్యార్థులనుద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సర్టిఫైడ్ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్, సర్టిఫైడ్ అప్లికేషన్ డెవలపర్ వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించామని అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతున్న సర్వీస్ నౌ సర్టిఫికేషన్ ద్వారా వివిధ బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు పొందగలరని, విద్యార్థులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. లాజిక్ వైల్ సంస్థ వారి సహకారంతో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ వాల్ మార్ట్, అమెజాన్ తో పాటు వివిధ ఫార్చ్యూన్ 500 కంపెనీలు క్లైంట్ గా కలిగిన సర్వీస్ నౌ, తమ కళాశాలను గుర్తించి, తమ విద్యార్థులకు సర్టిఫికేషన్ కు అవకాశం కల్పించిందని ఈ శిక్షణ ద్వారా సర్టిఫికేట్ సాధించిన విద్యార్థులకు బహుళజాతి కంపెనీలైన హెచ్.సి.ఎల్., టి.సి.ఎస్. వంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందుతారని తెలిపారు.
కార్యక్రమంలో అనంతరం ట్రైనర్ ఎం. నోవా ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ ఎం. నోవా, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఓ. యస్. సవిత, కోఆర్డినేటర్ డా? జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సాయిగౌతమి జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులోని సాయి గౌతమి జూనియర్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. విద్యార్థులు, అధ్యాపకులు కలిసి చేసిన కోలాటాలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆ కళాశాల కరస్పాండెంట్ ఎం.భగవాన్ రెడ్డి, ప్రిన్సిపాల్ వై.లక్ష్మయ్య గౌడ్, డైరెక్టర్ టీ.సోమిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు. బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ అని కొనియాడారు. ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తెలంగాణ ఆడపడుచులు అందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అన్నారు. విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిని సుందరీకరణ చేస్తాం



జగదేవ్ పూర్ చౌరస్తా నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు రోడ్డు వెంట తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయని ఎక్కువ వర్షాలు పడి గుంతలు ఏర్పడి ప్రజాలు పోతున్నాయని గత వారం రోజుల క్రితం అధికారులతో మరియు భువనగిరి పుర: ప్రముఖులతో అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి దీనిపై ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని..రోడ్డు వెంబడి ఆక్రమించి ఉన్న షాప్ లు తీసేయాలని, జీవనోపాధి కోల్పోకుండా అంతకు ముందు నిర్మించి ఉన్న షాప్ లు అలానే ఉంటాయన్నారు..ప్రధానంగా ప్రమాదాలు, ట్రాఫిక్ జాం ఎక్కడైతే జరుగుతున్నాయో ఆ ప్రాంతం అంతా రోడ్డు విస్తరణ జరిగిందన్నారు. కాంక్రీటింగ్, బీటీ వేయాల్సి ఉందని రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్, గ్రిల్స్, ఫుట్ పాత్ ఏర్పాటుచేసి ఇబ్బందులు కలగకుండా అధునాతనంగా చేస్తామని అన్నారు... భువనగిరిని సుందరీకరణ చేస్తామని, ప్రతీ రోడ్డును విస్తరణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు..

# పౌష్టికాహారంపై అవగాహన అవసరం

## సిడిపిఓ జయలక్ష్మి




**పినపాక, సెప్టెంబర్ 23(జనంసాక్షి):** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం వేడుకలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని సిడిపిఓ జయలక్ష్మి తెలిపారు. మంగళవారం పినపాక మండలం భూపాలపట్నం గ్రామంలో నిర్వహించిన పోషణ మాసం అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అంగన్వాడీలతో కలిసి పోషణ మాసం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సిడిపిఓ జయలక్ష్మి మాట్లాడుతూ పోషకాహార భద్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పాలని, బాల్య దశ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. శిశు పోషణకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ, పోషణ అభి యాన్స్ నాగేశ్వరరావు, స్థానిక అంగన్వాడీల టీచర్లు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయ నిధి



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** పేదలకు అండగా సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, 14వ వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్ లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారంతో మంగళవారం పట్టణంలోని 14వ వార్డు తిలక్ నగర్ కు చెందిన ఇందిరాల నలిని కి గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో ఆపరేషన్ జరిగినందున 16000 వేల రూపాయల సీఎం రిలీఫ్ అండ్ చెక్కును హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున, 14వ వార్డ్ ఇంచార్జ్ కోలపూడి యోహాన్ చేతులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులైన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా ఉపయోగపడుతుందని అన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో గతంలో కంటే సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్స్ మంత్రి చలువతో త్వరగా వస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రామకృష్ణ, షేక్ ఉద్దండు, వీరబాబు, జడ కోటమ్మ పాల్గొన్నారు.



# ఉరేసుకొని మిషన్ భగీరథ కార్మికుడు ఆత్మహత్య

**కూసుమంచి (జనంసాక్షి):** గత రెండు రోజులుగా జీతాలు సకాలంలో ఇవ్వడం లేదని ఎల్ అండ్ టి కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చి.. మిషన్ భగీరథలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు. కాగా మంగళవారం ఉదయం వరకు సమ్మెలో పాల్గొన్న పాలేరు గ్రామానికి చెందిన చందనబోయిన గాంధీ (32)అనే యువకుడు సమ్మె నుండి ఇంటికి వెళ్లి ఊరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా సమ్మెలో ఉన్న తోటి కార్మికులు ఇప్పటి వరకు తమతో సమ్మెలో ఉన్న గాంధీ వేతనాలు సరిగా అందడం లేదన్న వేదనతో ఉరి వేసుకొని చనిపోయాడని చెబుతున్నారు. కాగా మృతుడికి భార్య ఇద్దరు బాలికలు ఉన్నారు. కాగా ఎల్ అండ్ టి కార్మికులు గాంధీ మృతదేహంతో పాలేరు మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని వెంటనే జీతాలు చెల్లించాలని నిరసన తెలుపుతున్నారు.

### గజ్జెల చెన్నారెడ్డిని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి

**గుర్రంపోడు:సెప్టెంబర్ 23(జనంసాక్షి):** గుర్రంపోడు మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గజ్జెల చెన్నారెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్సను పొందిన అనంతరం హైదరాబాదులోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారన్న విషయాన్ని తెలుసు కున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మంగళవారం హైదరాబాదులోని గజ్జెల చెన్నారెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి ఉన్నారు.





# పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండవచ్చు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని,పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం ఉండగలుగుతామని సీడీపీఓ సుబ్బలక్ష్మి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ గోపాలపురం అంగన్వాడీ సెంటర్లో పోషణ మాస వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టిక ఆహారం తీసుకోకపోవడం వల్ల అనారోగ్యానికి గురవుతామని, తప్పకుండా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వీరమ్మ, ఝాన్సీ, అంగన్వాడీ టీచర్లు నాగమణి, రమా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# దొంగ పట్టాదారు పాస్ పుస్తకాలు తయారు చేస్తున్న ముఠా అరెస్ట్



**కూసుమంచి, సెప్టెంబర్, 23 ( జనంసాక్షి) :** భూమి యాజమాన్యంలో ఉండి పట్టాదారు పాసుపుస్తకం లేని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పిస్తా అని నమ్మబలికి మండలంలోని జక్కేపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు వద్ద నుండి కొన్ని డబ్బులు తీసుకొని దొంగ పట్టాదారు పాసుపుస్తకం ఇచ్చి మోసం చేసినారు అని ఆ రైతు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదును అందుకున్న పోలీసులు ఆ దిశగా విచారణ చేస్తుండగా 23వ తేదీ న గంగ బండ తండా ఫ్లై ఓవర్ వద్ద ఇదే మండలానికి చెందిన జక్కేపల్లి నివాసి కొత్త జీవన్ రెడ్డి, కొండూరి కార్తీక్ గార్ల బయ్యారం మహబూబాద్ జిల్లా, పారపత్తి సాయికుమార్ పాల్వంచ నివాసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జక్కపల్లి వరప్రసాద్ లక్ష్మీదేవి పల్లి నివాసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నందమూరి లక్ష్మణరావు ఖమ్మం వాస్తవ్యుడు ఈ ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి విచారించగా వారు దొంగ పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించి రైతులను మోసం చేసి పాసుపుస్తకాలు ఇచ్చినట్లుగా అంగీకరించటంతో పోలీసులు అటువైపుగా విచారణ చేయగా వారి వద్ద లభించిన దొంగ పట్టాదారు పాస్ పుస్తకాల ఆధారంగా వారు రాష్ట్రంలో వివిధ జిల్లాలకు సంబంధించిన కొంతమంది వ్యక్తుల పేరిట పాస్ పుస్తకాలను తయారుచేసి రైతులను మోసం చేస్తున్నట్లుగా గుర్తించారు నిందితుల దగ్గర నుండి రెండు కార్లు మరియు 10 దొంగ పట్టాదారు పాసు పుస్తకాలన స్వాధీన పరుచుకొని వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి మరింత సమాచారం రాబట్టడం కోసం తగు విచారణ చేస్తున్నట్లుగా కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు.

# వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలి



హాలియా, సెప్టెంబర్ 23 జనం సాక్షి : హాలియా మున్సిపాలిటీలోని వ్యాపారస్తులు తమ యొక్క వ్యాపార ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలని, లేనియెడల అక్టోబర్ 1 నుంచి 50 శాతం పెనాల్టీ జమవుతుందని హాలియా మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి తెలిపారు. లైసెన్స్ ఫీజు ఇంకా చెల్లించని వ్యాపారస్తులు మీ వద్దకు వచ్చే బిల్ కలెక్టర్ లేదా పురపాలక సంఘం హాలియా కార్యాలయానికి వచ్చి ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించి రసీదు పొందాలని సూచించారు.

# మనువాదాన్ని వ్యతిరేకిద్దాం - మహిళా హక్కులకై ఉద్యమిద్దాం

## ఐద్వా రాష్ట్ర నాయకురాల్లు బుగ్గ వీటి సరళ, మాచర్ల భారతి



**ఖమ్మం, (జనంసాక్షి):** మనువాదాన్ని వ్యతిరేకిద్దాం, మహిళా హక్కులకై ఉద్యమిద్దమని ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ, మాచర్ల భారతి పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనంలో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా హక్కులు కోసం పోరాడిన పోరాటాల ప్రతిభమిస్తూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గ వీటి సరళ, మాచర్ల భారతి మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు హింసలు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టే దానికోసం ప్రభుత్వాలు సక్రమమైన చర్యలు తీసుకోవట్లేదని, చట్టాలను పకడ్బందీగా అమలు చేయట్లేదని వారన్నారు. ఆడవాళ్ళను వంటింటి కుందేలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చూస్తుందని, ముఖ్యంగా బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలం ఆడవాళ్లను మరింత చులకనగా చూస్తూ మనువాద సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నాయని వారన్నారు. అందుకే మనువాద సిద్ధాంతాన్ని వెనక్కి కొట్టాలని, ఆడవాళ్లు అన్ని రంగాల్లో ముందుకు రావాలని వాళ్ళు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆనాటి బతుకమ్మ ఉత్సవాల పౌరుషాన్ని, పోరాటాలను గుర్తించుకొని నేటి మహిళలు ఉద్యమాలకు రావాలని వారి పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు రమణ బండి పద్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు కనువిప్పు కలిగేలాగా గ్రామ గ్రామాన మహిళా హక్కుల ప్రతిభమించిన బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని వారి పిలుపునిచ్చారు. బతుకమ్మకు చీరల పంచడం కాదని ఆడవాళ్ల బ్రతుకులు మారే విధంగా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ఈ బతుకమ్మ కార్యక్రమంలో పత్తిపాక నాగ సులోచన, ప్రభావతి, కరుణ, రజిత, అజిత, కుమారి, అమరావతి, పద్మ, ప్రమీల, బీబీ, రమ, అరుణ, ఫరీదా, మాదినేని లక్ష్మీ, వసుంధర, రచన, చరణ్య, కోటేశ్వరి,రమ్య,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల పై గతంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం 750 టీఎంసీలు కావాలంటూ నివేదిక

**○ నీళ్ల పై సరైన అవగాహన లేని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ○ కమీషన్ల కోసమే జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ పెంపు ○ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి**



**పాలకవీడు( జనంసాక్షి) :** కృష్ణా జలాల పై గతంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం 750 టీఎంసీలు కావాలంటూ నివేదిక సమర్పించగా.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కేవలం 550 టీఎంసీలు చాలు అంటూ కోరడం విడ్డూరంగా ఉందని నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు అంజిరెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం ముఖ్యఅతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ, కమీషన్ల కోసమే జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ వేయాన్ని పెంచడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే 70% పనులు పూర్తయ్యాయి, యూరియా గురించి రైతులు హరి గోస పడుతుంటే కనీసం యూరియా పై రివ్యూ మీటింగ్ పెట్టకపోవడం వెనక మంత్రి ఉత్తమ్ నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని యూరియా బస్తాలపై కమిషన్ల కోసం కక్కుర్తి పడి,రైతుల్ని పట్టించుకోవడం లేదు,యురియా బస్తాలతో పాటు మిగతా దందాల్లో పిఏలు మునిగి పోతున్నారు విమర్శించారు. సమ్మక్క సారక్క ప్రాజెక్టు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ప్రాజెక్టు పూర్తయింది ఇప్పుడు ఎన్వోసీ తెస్తా నంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హడావుడి చేయటం ఆయన అవగాహన రాహిత్యమే, కనీసం పాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలంతా తీవ్రస్థాయిలో వ్యతిరేకంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక బ్రాండ్ గా 30% కమిషన్ అనే ఒక అపవాది ప్రజల్లో మొదలైంది ఆల్మట్టి ఎత్తు పెంచితే కింద రైతులకి తీవ్ర స్థాయిలో ఇబ్బంది ఎదురవుతాయి,ఆల్మట్టిపై గతంలోనే సుప్రీం కోర్టులో వాదోపవాదాలు నడుస్తున్నాయి,ప్రస్తుతం దానిపై మరోసారి రివ్యూ చేసుకుంటే అర్థమవుతుందని అన్నారు.కెసిఆర్ హయాంలో యూరియా కొరత లేకుండా సవ్యంగా సాగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే కనీసం రైతులకు ఎంత మేరా యూరియా అవసరమో తెలుసుకోలేని దీనస్థితిలో ఉండి రైతులని ఆగం చేస్తున్నారని అన్నారు.కాళేశ్వరంపై అవగాహన రాహిత్య మాటలపై ప్రజలందరూ నవ్వుకుంటున్నారు. ప్రభుత్వపరంగా బీసీ రిజర్వేషన్ 42% కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న తర్వాత మాత్రమే స్థానిక ఎన్నికల్లోకి వెళ్లాలి.పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిచే దమ్ము లేని కాంగ్రెస్ పార్టీ,కండువా కప్పితే పార్టీ మారినట్లు కాదా.బి ఫామ్ ఇచ్చి ఎంపీగా పోటీ చేయించింది కాంగ్రెస్ పార్టీ కాదా ఇవన్నీ చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు, పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యభిచారం చేస్తుంది,తమ్ముడి హట్టి వద్ద ప్రాజెక్టు కడతాం అనడం హాస్యస్పదంగా ఉందని,4000 పెన్షన్ ఇస్తానంటూ 40 లక్షల మంది వృద్ధులని, వికలాంగులని మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం, అవగాహన లేని మంత్రులు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇద్దరు ఉన్నారు.కాళేశ్వరంపై రాద్ధాంతం చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మళ్లీ ఇంటర్నేషనల్ కంపెనీకి అప్పజెప్పి అద్భుతంగా తీర్చిదిద్దుతామంటూ ప్రగల్బాలు పలుకుతున్నారని అన్నారు.కాళేశ్వరం కూలింది అని ప్రచారం చేసిన మీరే, ఇప్పుడు ఎలా ఆధునికరణ చేస్తారని ప్రశ్నించారు.ఈ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు అంజిరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కె ఎల్ యన్ రెడ్డి, సత్య నారాయణ రెడ్డి,ఇంద్ర రెడ్డి,వెంకట్ రెడ్డి, పొట్ల నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## కుక్క కాటు నిర్లక్ష్యం చేయడంతో ర్యాబిస్ వ్యాధితో యువకుడు మృతి

**ఈ బయ్యారం గ్రామంలో ఘటన**



**పినపాక, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** కుక్క కాటు వేసిన వెంటనే ఇంజక్షన్ వేయించుకోకుండా నిర్లక్ష్యం చేసి రాబీస్ వ్యాధి సోకి యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన పినపాక మండలం ఈ బయ్యారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఈ బయ్యారం గ్రామపంచాయతీ బుడ్డోడు గూడెం గ్రామానికి చెందిన ముట్టేబోయిన సందీప్ (25)మంగళవారం ఉదయం రాబిస్ తో మరణించాడు. రెండు నెలల క్రితం ఇంట్లో పెంచుకునే కుక్క గోరుతో గీకడంతో ఏమి కాదులే అని నిర్లక్ష్యం వహించాడు. ముట్టేబోయిన పున్నయ్య కు ఉన్న ఒకగానొక కుమారుడు ఇలా మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రెండు నెలల క్రితం సందీప్ ను కుక్క పిల్ల గోరుతో గీకగా ఆ కుక్కను క్రాస్ రోడ్ లో వదిలి వేశారని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆ కుక్కపిల్ల క్రాస్ రోడ్ లో మరొకరిని సైతం కరిసినట్లుగా సమాచారం.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**భద్రాచలం సెప్టెంబర్ 23 (జనంసాక్షి)** దసరా సెలవులు సందర్భంగా భద్రాచలం కాలేజీ గ్రౌండ్లో క్రికెట్ టోర్నమెంట్ చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. టోర్నమెంట్ ప్రారంభానికి ఐటీసీ కాంట్రాక్ట్ పాకాల దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ది. 23 నుంచి 29 వ తేదీ వరకు క్రికెట్ టోర్నమెంట్ జరగనుందని, ఈ టోర్నమెంట్ కు హైదరాబాద్, మహబూబ్నగర్, కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం 5 జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల చరణ్ తేజ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి, కోచ్ తేజ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే అజీము, ఎమ్మెల్యే ప్రోగ్రాం ఇంచార్జి నవాబ్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పోలీస్ కమిషనర్ ఆదేశాలతో సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు: రూరల్ సీఐ మధు**




**మధిర సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం, మధిర రూరల్, బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో వైరా నది నుండి కట్టలేరు నుండి ఇతర నదుల నుండి ఇసుకను అక్రమ రవాణా చేపడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేయటం జరుగుతుందని లిమధిర రూరల్ సీఐ డి.మధులి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రూరల్ సిఐ కార్యాలయంలో విలేకర్ల చిట్ చాట్ లో వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మధిర రూరల్ సర్కిల్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆ రూరల్ పరిధిలోని చిలుకూరు సాయి పురం మాటూరు రామన్నపాలెం ప్రాంతాలలో ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందని సిఐ మధు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు యధాతథంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక వారి వారి ప్రాంతాల్లోని వారికి అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అక్రమ ఇసుక రవాణా నియంతరంలో ప్రజలు కూడా సహకరించాలని సూచించారు.

## సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** మండలం లోని స్థానిక ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో బతుకమ్మ పండుగను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగలో అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పూలతో అందంగా అలంకరించిన వివిధ రకాల బతుకమ్మలను తయారు చేసి, మహిళలు పాటలు పాడుతూ నృత్యాలను చేస్తూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో మార్మోగింది. కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక, పూలతో అలంకరించిన బతుకమ్మ ఆడబిడ్డల ఆరాధనకు, ఆనందానికి చిహ్నామని, ఈ పండుగ ప్రకృతిని, పూల అందాన్ని స్మరింపజేస్తుందని, విద్యార్థులు ఇలాంటి పండుగలను ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందకరమని, సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా మన సంస్కృతిని తరతరాలకు అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి



వెంకటరమణ,ఐక్యూఏసీ కోఆర్డినేటర్, అధ్యాపకులు, కల్చరల్ ఇంచార్జ్, స్పోర్ట్స్ ఇన్చార్జ్, మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మెడికల్ కౌన్సిల్ అధికారుల తనిఖీ పట్ల ఖండన

❍ మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల భారీ ర్యాలీ ❍ అధికారులకు వ్యతిరేకంగా నిరసన





**హాలియా, సెప్టెంబర్ 23 జనంసాక్షి :** అనుముల, త్రిపురారం, మిర్యాలగూడ మండలాల గ్రామీణ వైద్యులపై ఎన్ఎంసీ, టీజీఎంసీ అధికారులు చేసిన దాడి పట్ల నిరసనగా అనుముల మండల కేంద్రంలో 500 మంది గ్రామీణ వైద్యులు దాడులు జరిపిన అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు గ్రామీణ వైద్యులు అవసరం అని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులు పునరావృత్తమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 60 వేల మంది తిరగబడతామని అధికారులను హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. హనుమంతరావు, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు. కె.శ్రీనివాసరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, వ్యవస్థాపకులు డిఎస్ఎన్ చారి, జిల్లా కోశాధికారి బ్రహ్మాచారి, కృష్ణారెడ్డి, రవికుమార్ అనుముల మండల అధ్యక్షులు కత్తి కోటిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పాండు నాయక్ మండల కోశాధికారి సైదులు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా చెత్త, పిచ్చి మొక్కల తొలగింపు

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలో భాగంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది గుట్టపైన, మెట్ల పైన, గుట్ట క్రింది భాగంలో ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేసి గార్బేజ్ ని డంపింగ్ యార్డ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస రెడ్డి శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్, కంప్యూటర్ ఆపరేటర్ అక్రమ్ బాబా, సానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు

**నేరేడుచర్ల (జనంసాక్షి)**



ఆరోగ్య వంత మైన మహిళా శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారిని పున్నా నాగిని అధ్వర్యంలో స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు డా.స్రవంతి వచ్చి దాదాపు 51 మంది రోగులను పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సల్వాది శ్రీనివాస్,సూపర్ వైజర్లు ధనమ్మ, వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం లు పుష్ప,విజయ సుశీల,రేణుక అంగన్వాడీ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులుగా బైరు శంకరయ్య

**రామన్నపేట, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** మండలంలోని జనంపల్లి గ్రామంలో కల్లుగీత సహకార సంఘం ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా దశరథ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులుగా బైరు శంకరయ్య, ఉపాధ్యక్షులుగా నోముల సైదులు, కార్యదర్శిగా పబ్బు వెంకటేష్, డైరెక్టర్లుగా నోముల చిన్న నరసింహ, కూనూరు నవీన్, పనసం నరసింహ, బైరు వెంకన్న, బైరు యాదయ్య, పనసం మహేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బైరు శంకరయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, కల్లు గీత సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు.

## పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం

### 212 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 23(జనం సాక్షి):** పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ శిల్ప, జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ నీతు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎతిరాజ వల్లి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ అశ్రితలచే వైద్య సేవలు అందించారు. క్యాంపును జిల్లా ఉప ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద పర్యవేక్షించారు. శిబిరంలో 212 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ నరసింహారెడ్డి, పోతా రెడ్డి, సూపర్వైజర్లు శ్రీనివాస్, అరుంధతి, శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కులు పంపిణీ

### టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో హుజూర్ నగర్ పట్టణంలోని 17 వ వార్డులో టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, జక్కుల మల్లయ్య లు మంగళవారం కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల లైన ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ లకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ ఒక వరం అని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి కింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్, సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్లు, మహిళా పొదుపు సంఘాలకు వడ్డీలేని రుణాలు, అర్హులైన మహిళలందరికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు, దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదే అన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని కోట్లరూపాయలతో ముఖ చిత్రాన్ని మార్చిన ఘనత మంత్రి ఉత్తమ్ కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు, మాజీ ఉపసర్పంచ్ కోల మట్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి బొడ్డు గోవిందరావు, బంటు సైదులు, బెల్లంకొండ వెంకట్ నారాయణ, పి. రామ్మూర్తి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఇట్టిమల్ల బెంజిమెన్, గంజి శివ, చిన్నం శ్రీనివాస్, ఆర్ఎంపి రెడ్డి, జానీ, భాయ్, సైదమ్మ, సౌమ్య, నాగమణి, లక్ష్మి, పద్మ , మంగమ్మ, కుమారి, సక్కుబాయి, విజయ,మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర లయోలా విద్యార్థులచే స్వచ్ఛ భారత్ వారోత్సవం - అవగాహన కార్యక్రమం

**చింతలపాలెం (జనంసాక్షి)**



కృషి విజ్ఞాన కేంద్రం,గడ్డిపల్లి ఆధ్వర్యంలో దొండపాడు గ్రామంలో స్వచ్ఛోత్సవం భాగంగా ఈ స్వచ్ఛ భారత్ అవగాహన కార్యక్రమాన్ని ఆంధ్రా లయోల విద్యార్థులు నిర్వహించారు.స్వచ్ఛ భారత్ వారోత్సవం లో భాగంగా,మా గ్రామంలో 17-09-2025 నుండి 02-10-2025 వరకు పలు పరిశుభ్ర త కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.గ్రామ ప్రజలను సమీకరించి,వారికి పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు,గ్రామ పెద్దలకు, మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, వారిలో పరిశుభ్రత పట్ల బాధ్యతాభావం కలిగించారు.ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామ వీధుల్లో శుభ్రతా కార్యక్రమం నిర్వహించి చెత్తను తొలగించారు,ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే పచ్చదనయపరిశుభ్ర త ఒకదానికొకటి తోడ్పడతాయి అనే భావనతో చెట్లు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం,చెత్తను సక్రమంగా వేరు చేయడం, శౌచాలయాల వినియోగం, వర్షపు నీటిని సంరక్షించడం,పాఠశాలలు, ఇళ్లు,వీధులు పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అవగాహన కార్యక్రమం ముగింపు సందర్భంగా గ్రామ పెద్దలు,యువత, మహిళలు,విద్యార్థులు అందరూ పాల్గొని స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు."గ్రామం పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుని కర్తవ్యమే" అనే నినాదాన్ని ప్రతిజ్ఞలో భాగంగా పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ పెద్దలు,అధికారులు,పాఠశాల అధ్యాపకులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు మరియు స్వచ్ఛంద కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆంధ్రా లయోలా కళాశాల విద్యార్థులు పూజిత, పద్మావతి,నేహా ప్రియాంక,శరణ్య,హారిక, సుస్మిత అని తెలియచేశారు.

# సిపిఎం ఆధ్వర్యంలో 26న జరిగే ఆర్ అండ్ బి కార్యాలయం ముట్టడి జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

**రామన్నపేట, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా అధ్వానంగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్లను వెంటనే మరమ్మత్తు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగే ఆర్%ం%బి కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో బలుగూరి అంజయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ ధ్వంసమై గుంతల మయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నవి. ప్రయాణాలు నరక కూపంగా మారుతున్నవి, సిపిఎం ఆధ్వర్యంలో గత ఆరు నెలల నుండి దశలవారీగా అనేక ఉద్యమాలు నిర్వహించిన, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నిరసనలు తెలిపిన ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేదు. ఎక్కడ కూడా తట్టడు మట్టి పోసిన దాఖలాలు లేవు. కనీసం తక్షణం చేయాల్సిన మరమ్మత్తులు కూడా




చేయకపోవడంతో ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం వెంటనే కదలి ధ్వంసమైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ముట్టడికి మండల వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి,బోయిని ఆనంద్, కందుల హనుమంతు,జంపాల అందాలు, మండల కమిటి సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు,ఆవనగంటి నగేష్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ కుమార్,బోడిగే రజిత,శాఖ కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్, మునికుంట్ల లెనిన్, కూనూరు మల్లేశం,శానగొండ వెంకటేశ్వర్లు,గుండాల ప్రసాద్, పావిరాల మత్యగిరి,గంగదేవి అంజయ్య,జోగుల ధనలక్ష్మి, కన్నెబోయిన యాదయ్య,కొమ్ము అంజమ్మ, శానాగొండ రాము, పుట్టల ఉదయ్ కుమార్, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



### అన్ని వర్గాల వారికి చేరువయ్యేలా

# సేవలు అందించాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** కాకతీయ టయోటా ఖమ్మం కార్ షోరూమ్ వారి మహా గ్రామీణ మహోత్సవంను సూర్యాపేట పట్టణంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన నిర్వహిస్తున్న మహా గ్రామీణ మహోత్సవం నేటితో ముగియనుంది.ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట టౌన్ సీఐ వెంకటయ్య, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ మోహన్ కుమార్ దినేష్ కుమార్,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా సేవలు అందించాలని సూచించారు. అనంతరం సిబ్బంది మాట్లాడుతూ అన్ని రకాల మోడల్ కార్లను అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఒక లక్ష వరకు డిస్కౌంట్లు, ఫైనాన్స్, ఎక్స్చేంజ్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు.కార్లపై జీఎస్టీ తగ్గింపు ధరలు,ఆఫర్లు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## రామన్నపేట ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**రామన్నపేట, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక, మహిళలకు ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని సిడిపిఓ వి వెంకటరమణ అన్నారు. మంగళవారం రామన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రామన్నపేట ప్రాజెక్ట్ పరిధిలోని నాలుగు మండలాల అంగన్వాడీ టీచర్స్ బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి ఆటపాటలతో ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలకు సిడిపిఓ బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో ఏసిడిపిఓ సమీరా మీర్జా , సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అవసరమైన యూరియాను అందించాలి

### వేములపల్లి తాజామాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధని

**వేములపల్లి సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** దేశంలోనే అత్యధికంగా తెలంగాణ రాష్ట్రంలో కోటి ఎకరాలకు పైగా సేద్యం చేస్తున్నారని వంటల సాగుకు ప్రధానమైన యూరియాను అందించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని వేములపల్లి తాజా మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధని అన్నారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశా విలేకరుల సమావేశంలో రైతు సంఘం నాయకులతో కలిసి ఆమె మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ సేద్యం చేయడం చేయగా ఖరీఫ్ సీజన్ ఆరంభం నుండి యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తుందన్నారు. యూరియా కొరతతో దిగుబడులు తగ్గే పరిస్థితి తీవ్రంగా ఉన్నదనీ యూరియా కొరతను తీర్చడంలో పూర్తిగా విఫలం చెందయన్నారు.ఒక్కో సహకార సంఘానికి. వారానికి ఒక లారీ యూరియా రావడం లేదని వెంటనే ప్రభుత్వం అధికారులు చొరవ తీసుకొని రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేసి కొరతను అధిగమించే చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రవి సీజన్ కైన యూరియా కొరత లేకుండా చూడాలనిఆమె అన్నారు.ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా నాయకులు పాల్వాయి రాంరెడ్డి మండల నాయకులు పుట్టల సైదులు, వడ్డగాని సైదులు గౌడ్,వడ్డగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఈ ఎల్ వి ఫౌండేషన్ చేయూత

## ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగు దిండ్ల అశోక్



**మునుగోడు సెప్టెంబర్ 23(జనం సాక్షి):** మునుగోడు మండల పరిధిలోని ఉకొండి గ్రామానికి చెందిన మేడి యాదగిరి ప్రమాదవశాత్తు చనిపోయాడని తెలుసుకొని ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగుదిండ్ల ఆశోక్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 10000 రూపాయల ఆర్థిక సాయం,క్వింటాల్ బియ్యం ఇవ్వడం జరిగింది. తదనంతరం మునుగోడు మండల కేంద్రంలో మృతురాలు మెట్టు మారమ్మ కుటుంబాన్నీ సందర్శించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం సహాయం చేశారు.మునుగోడు నియోజకవర్గం లో ఎక్కడ పేదవారికి ఇబ్బంది జరిగిన అక్కడ ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ ఉంటుందనీ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్ కుమార్, పుల్కురం సైదులు,దుబ్బ అనిల్,ఏర్పుల స్వామి, బాలకృష్ణ ,నాతి లింగస్వామి,అభి తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ వైస్ చైర్మన్ పద్మకు పతి వియోగం

### గుండెపోటుతో వెంకటయ్య అకస్మిక మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**వేములపల్లి సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ వల్లపుదాసు వెంకటయ్య గుండెపోటు గుర్తై ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల



ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చేరుకొని వల్లపుదాసు వెంకటయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులనుపరామర్శించారు.ఈ కార్యక్ర మంలో మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..